ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 15.11.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమో ది ఈరోజు గుజరాత్‌లో పర్యటి స్తారు. 9 వేల 700 కోట్ల రూపాయలకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కు ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

2. ఈరోజు స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని దేశ ప్రజలు జనజాతి గౌరవ దివాస్‌ను జరుపుకుంటున్నారు.

3. విశాఖపట్టణంలో జరుగుతున్న సిఐఐ భాగస్వామి సదస్సు 2025లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 11 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించింది.

4. కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ రెండో రోజు కొనసాగుతోంది.

## PM-GUJARAT VISIT

ప్రధానమంత్రి నరేంద్ర మో ది ఈరోజు గుజరాత్‌లో ఒకరోజు పర్యటి స్తారు. ఈ సందర్భంగా , ప్రముఖ గిరిజన నాయకుడు , స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను పురస్కరించుకుని నర్మదా జిల్లాలోని దేడియాపడలో జరిగే

కార్యక్రమంలో పాల్గొంటారు. గిరిజన వర్గాలను ఉద్ధరించడం , ఈ ప్రాంతంలోని గ్రామీణ , మారుమూల ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా 9 వేల 700 కోట్ల రూపాయలకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కు నరేంద్రమోది ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. ఈ ప్రాజెక్టులు మౌలిక సదుపాయాలు , ఆరోగ్యం, విద్య, వారసత్వంపై దృష్టి సారించి గిరిజన సాధికారత కు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తాయి. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ ( PM-JANMAN), ధర్తి ఆబా జనజాతియ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ ( DA-JAGUA) కింద నిర్మించిన లక్ష ఇళ్ల గృహ ప్రవేశంలో నరేంద్రమోదీ పాల్గొంటారు. నర్మదా జిల్లాలోని దేవ్‌మోగ్ర ఆలయంలో పూజలు చేస్తారు. అనంతరం, ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ కారిడార్ పురోగతిని సమీక్షించడానికి నరేంద్రమోది సూరత్‌లో నిర్మాణంలో ఉన్న బుల్లెట్ రైలు స్టేషన్‌ను కూడా సందర్శిస్తారు. ఇది పూర్తయితే, ముంబై, అహ్మదాబాద్ మధ్య ప్రయాణ సమయం దాదాపు రెండు గంటలు తగ్గుతుంది.

**NSD**

**JANJATIYA GAURAV DIVAS**

ఈరోజు స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని దేశ ప్రజలు జనజాతి గౌరవ దివాస్‌ను జరుపుకుం టున్నారు. గిరిజన చరిత్రను సజీవంగా ఉంచ వలసిన ప్రాముఖ్యతను గుర్తిస్తూ కేంద్రం నవంబర్ 15ను జనజాతి గౌరవ దివాస్ పాటిస్తోంది . గిరిజన వీరుల వారసత్వాని కి జీవం పోసే సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు, విద్యా కార్యకలాపాలను మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తాయి. ఈరోజు, 42 మంత్రిత్వ శాఖలు షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక ద్వారా గిరిజన సంక్షేమానికి చురుకుగా దోహదపడుతున్నాయి.

**NSD**

**FLORAL TRIBUTES**

దర్తియాబా భగవాన్ బి ర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని ఈరోజు న్యూఢిల్లీలోని పార్లమెంట్ సముందాయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, లో క్ సభ స్పీకర్ ఓం బిర్లా, పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. 2021 నుండి బిర్సా ముండా జయంతిని జన్ జాతీయ గౌరవ్ దివస్ గా జరుపుకుంటున్నామని సామాజిక మాధ్యమ పోస్టులో రాష్ట్రపతి చెప్పారు. దేశ ప్రయోజనం , గిరిజనుల అభివృద్ధి ఆత్మభిమానం కోసం మెరిసే ముండా చేసిన కృషి ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఓం బిర్లా అన్నారు.

**NSD**

**PM BIRSA MUNDA**

గిరిజన స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఈరోజు ప్రధానమంత్రి నరేంద్రమోడీ , కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఘనంగా నివాళులర్పించారు. ఈరోజు జన్ జాతీయ గౌరవ దివ స్ ను పురస్కరించుకుని ... మాతృభూమి భారతదేశ గర్వాని కాపాడటంలో బిర్సా ముండా చేసిన అసమానమైన కృషిని యావద్దేశం స్మరించుకుంటుందని సామాజిక మాధ్యమ పోస్టులో నరేంద్రమోది పేర్కొన్నారు. విదేశీ పాలన అన్యాయాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా చేసిన పోరాటం, త్యాగం ప్రతి తరానికి స్ఫూర్తి నిస్తుందని అన్నారు.

**NSD**

**VAISHNAV BIRSA MUNDA**

భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా కేంద్ర , సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవి ఈరోజు పూలమాలలు వేసి ఆయనకు నివాళులర్పించారు. జన జాతీయ గౌరవ దివస్ సందర్భంగా దేశ ప్రజలకు వైష్ణవ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**NSD**

**బిర్సాముండా**

ఈరోజు స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని దేశ ప్రజలు జనజాతి గౌరవ దివస్‌ను జరుపుకుంటున్నారు. గిరిజన చరిత్రను సజీవంగా ఉంచవలసిన ప్రాముఖ్యతను గుర్తిస్తూ కేంద్రం నవంబర్ 15న జనజాతి గౌరవ దివస్ ను పాటిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , కేంద్ర హోం మంత్రి అమిత్ షా బిర్సాముండాకు ఘనంగా నివాళులర్పించారు. ఇటు.. మన రాష్ట్రంలో కూడా భగవాన్ బిర్సాముండా జయంతి ఉత్సవాలు పలు జిల్లాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు.

కాగా, తెలంగాణలో ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ.. బిర్సా ముండా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో గిరిజన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి , జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవల్ , ట్రైబల్ వెల్ఫేర్ చీఫ్ ఇంజనీర్ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, శిశు సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

**డెస్క్, ఎస్ఎస్డీ, ఆసిఫాబాద్**

**JHARKHAND WISHES**

జార్ఖండ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోది, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. భగవాన్ బిర్సా ముండా జన్మించిన జార్ఖండ్ రాష్ట్రంలోని ప్రతిభావంతులైన ప్రజలు ఆ రాష్ట్రం తో పాటు యావత్ దేశాన్ని గర్వింపచేశారని రాష్ట్రపతి ముర్ము సామాజిక మాధ్యమ పోస్టు లో పేర్కొన్నారు. సహజ వనరులతో సమృద్ధిగా ఉన్న ఈ రాష్ట్రం దేశాభివృద్ధికి పురోగతిని అందిస్తోందని రాష్ట్రపతి చెప్పారు. ఇక్కడి గిరిజన వర్గాల గొప్ప సాంస్కృతిక కళలు , భారత్ లోనూ, అలాగే విదేశాల్లోనూ కూడా ప్రాముఖ్యతను సంతరించుకున్నయని రాష్ట్రపతి అన్నారు.

దేశాభివృద్ధిలో జార్ఖండ్ రాష్ట్రం అసమానమైన పాత్ర పోషించిందని ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణ అన్నారు. భగవాన్ బి ర్సా ముండా జన్మస్థలమైన జార్ఖండ్ శౌర్యం, ఆత్మాభిమానం, గొప్ప గిరిజన సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగి ఉందని ఉపరాష్ట్రపతి సందేశంలో పేర్కొన్నారు. గిరిజన సంస్కృతితో సుసంపన్నంగా ఉన్న జార్ఖండ్ రాష్ట్రం చరిత్రలో ధైర్యం , పోరాటం, ఆత్మాభిమాన కథలతో ప్రేరణ అందించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

## PM-ADDRESS-BIHAR WIN

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డిఏ విజయం అభివృద్ధి రాజకీయాల విజయంగా భావించాలని సీనియర్ బీజేపీ నాయకుడు , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నిన్న సాయంత్రం న్యూఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ... ఈ ఎన్నికల్లో ప్రజలు రికార్డు సంఖ్యలో ఓటు వేయడం ద్వారా ప్రజాస్వామ్యం పై, ఎన్నికల కమిషన్‌పై తమ విశ్వాసాన్ని స్పష్టం చేశారని అభినందించారు. గతంలో బీహార్‌లో రీపోలింగ్ లేకుండా ఎన్నికలు చాలా అరుదుగా జరిగేవని , కానీ ఈసారి ఓటింగ్ ప్రశాంతంగా జరిగిందని ఆయన అన్నారు.

**SB - మోడీ**

**NSD**

### DIVYA KALA MELA

కేంద్ర సామాజిక న్యాయం , సాధికా రిత మంత్రిత్వ శాఖ ఈరోజు నుండి ఉత్తరప్రదేశ్ లక్నో విశ్వవిద్యాలయంలో దివ్య కళా మేళా నిర్వహిస్తోంది. ఈనెల 23వ తేదీ వరకు కొనసాగే ఈ ప్రదర్శనను కేంద్ర సామాజిక న్యాయం , సాధికారిత శాఖ సహాయ మంత్రి బన్వరిలాల్ శర్మ రేపు అధికారికంగా ప్రారంభిస్తారు. కాగా 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని సుమారు వంద మంది దివ్యంగా కళాకారులు , ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ,

నైపుణ్యాలను ఈ మేళాలో ప్రదర్శిస్తారు. హస్తకళలు , చేనేత వస్తువులు , ఎంబ్రాయిడరీ వర్క్ , తదితర ఉత్పత్తులను ఈ మేళాలో ప్రదర్శిస్తారు. కాగా, గత మూడు ఏళ్లుగా నిర్వహించిన 26 మేళాలలో 24 రాష్ట్రాలకు చెందిన దివ్యంగా కళాకారులు 21 కోట్ల రూపాయలకు పైగా వ్యాపారాన్ని ఆర్జించారని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**NSD**

**AP INVESTMENT**

ఆంధ్రప్రదేశ్, విశాఖపట్టణంలో జరుగుతున్న సిఐఐ భాగస్వామి సదస్సు 2025లో 4 వందల కంపెనీలతో అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకుని 11 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించింది. ఈ ప్రాజెక్టు ల వల్ల దాదాపు 13 లక్షల ఉద్యోగాలను కల్పించవచ్చని భావిస్తున్నారు. AP CRDA, ఇంధనం, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు , ఐటీ , వాణిజ్యం, మున్సిపల్ పరిపాలన విభాగాల్లో ఎక్కువగా ఒప్పందలు కుదిరాయి. కాగా , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో భారత పరిశ్రమల స మాఖ్య ఏర్పాటు చేసిన ఈ రెండు రోజుల సదస్సును ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణ నిన్న ప్రారంభించారు. ప్రగతిలో భాగస్వామ్యం - వికసిక్ భా రత్ 2047కు భారతదేశ ప్రణాళిక అనే ఇతివత్తంతో ఈ ఏడాది ఈ సదస్సులు నిర్వహిస్తున్నారు. కాకినాడలోని ఉప్పాడలో గ్రీన్ అల్యూమినియం కాంప్లెక్స్ లో పెట్టుబడులు పెట్టి ఏం గ్రీన్ సంస్థతో ఆ రాష్ట్రం 4 వేల కోట్ల రూపాయల విలువైన అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. అధునాతన ప్రాసెసర్ల వినియోగంతో ఒక గిగా వాట్ ఏ ఐ డేటా సెంటర్ ను రిలయన్స్ స్థాపించనుంది. కా గా, ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రులు పీయూష్ గోయయల్, రామ్మోహన్ నాయుడు , సంస్థల ప్రతినిధులతో సమావేశమై అవగాహన ఒొందాలపై సంతకం చేశారు. ఓర్వక ల్ లో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణానికి కూడా ముఖ్యమంత్రి వర్చువల్గా శంకుస్థాపన చేశారు.

**NSD**

**TEST CRICKET**

కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ రెండో రోజు కొనసాగుతోంది. ఒక వికెట్ నష్టానికి 37 పరుగులతో ఇన్నింగ్స్ ను ప్రారంభించిన భారత్ భోజన విరామ సమయానికి 45 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 138 పరుగులు చేసింది. ప్రస్తుతం రవీంద్ర జడేజా 11 పరుగులు, ధ్రువ్ జురేల్ 5 పరుగులతో క్రీజ్ లో ఉన్నారు. భారత్ ఇంకా 21 పరుగులు వెనకబడి ఉంది. కేఎల్ రాహుల్ 39 పరుగులు, వాషింగ్టన్ సుందర్ 29 పరుగులు, రిషభ్ పంత్ 27 పరుగులు చేసి అవుట్ అయ్యారు.

**NSD**

**IMD WEATHER**

ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు రాజస్థాన్ , ఝార్ఖండ్, ఉత్తరప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో రేపు చలికాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రానున్న రెండు రోజుల్లో తమిళనాడు , పుదుచ్చేరి , కారైకల్ , మాహే , కేరళ , కోస్తాం ధ్రప్రదేశ్, యానాం , రాయలసీమ, అండమాన్ నికోబార్ దీవుల్లో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా , దేశ రాజధాని ఢిల్లీలో వాయువు నాణ్యత పేలవమైన స్థితిలో ఉంది. ఈ ఉదయం 7 గంటలకు వాయు నాణ్యత సూచి 386 గా నమోదైంది.

**NSD**

**SWATI MP-I 15.11.2025**

**PM-ADDRESS-BIHAR WIN**

Senior BJP Leader and Prime Minister Narendra Modi stated that the victory in the Bihar Assembly Elections is a mandate for the politics of development and a rejection of the politics of nepotism. Addressing party workers at the BJP Headquarters in New Delhi last evening, Mr. Modi said that this is a victory for the women of Bihar, who had to face the wrath of the RJD's jungle raj. He congratulated the people for reposing their faith in democracy and the Election Commission by voting in record numbers. He called it a victory for democracy, which has strengthened trust in the country's electoral process. Mr. Modi also noted that the re-polling figures reflect a significant change. He pointed out that, in the past, there was

hardly any election in Bihar without re-polling, but this time, voting took place peacefully. The Prime Minister emphasized that the voters have given massive support for the purification of electoral rolls, and it is now the duty of all parties to activate their workers to clean up the voter lists. He stated that the nation is now voting for genuine social justice — a vision where every family is granted opportunity, respect, and equality; a society where there is no room for appeasement, and the focus is on universal satisfaction. He further accused the Mahagathbandhan of appeasement and divisive politics.

**[ SB - Modi ]**

<><><>**CB/ANUPAM/ADARSH/0519**

**SWATI MP-I 15.11.2025**

**REV PM-JHARKHAND**

President Droupadi Murmu, Prime Minister Narendra Modi, and Home Minister Amit Shah extended greetings to people of Jharkhand on the state's foundation day today.

**In a social media post, President Murmu said that the talented and hardworking people of the land of Bhagwan Birsa Munda have enhanced the pride of the state and the entire country. She added that this state, rich in natural resources, has continued to make significant contributions to the nation's development. The President said that the rich folk arts of the tribal communities here enjoy prestige both in India and abroad, and the brave warriors of this land have set unparalleled examples of service to Mother India.**

In a social media post, Mr Modi said, the land of Bhagwan Birsa Munda, enriched with tribal culture, has a history filled with tales of courage, struggle, and self-respect. He wished for the continued progress and prosperity of the state and all its people.

**Home Minister Shah in his message said that Jharkhand has played a leading role in every endeavor, from the freedom movement to fostering national pride. He described Jharkhand as the sacred land of natural resources and tribal heritage.** <><><>

**<><>PALLAVI/0819 HRS**

**SWATI::AARTI MP-I 15.11.2025**

**AP INVESTMENT- MoUs**

Andhra Pradesh has attracted over 11 lakh crore rupees in investments by signing MoUs with 400 companies at the ongoing CII Partnership Summit 2025 in Visakhapatnam. The projects are expected to create 13 lakh jobs. Most agreements were inked with the APCRDA and the Energy, Food Processing, Industry, IT, Trade and Municipal Administration departments. Vice-President C. P. Radhakrishnan inaugurated the two-day summit yesterday, organised by the Confederation of Indian Industry with the Centre and State governments. The theme this year is "Partners in Progress - India's Roadmap to Viksit Bharat 2047."

The State signed MoUs worth ₹4,000 crore rupees with the AM Green Group, which will invest in a Green Aluminium Complex at Kakinada in Uppada. An MoU with Brookfield allows investments of up to 12 billion dollars, including a clean-energy-powered 3 gigawatt data centre and other renewable projects. Reliance will set up a 1 gigawatt AI data centre equipped with advanced processors.

Chief Minister N. Chandrababu Naidu, along with Union Ministers Piyush Goyal and K. Rammohan Naidu, oversaw the proceedings, met delegates, signed MoUs and initiated development works.

The Chief Minister also virtually laid foundation stones for a 300-acre Drone City at Orvakal and India's first twin Space Cities in the Sri Satya Sai and Tirupati districts.

Andhra Pradesh and Singapore signed an MoU to launch a direct Vijayawada-Singapore flight and another to strengthen the State's institutional capacities.

<><><>**ALLU MURALI, VIJAYAWADA, MAIL, 0751 HRS**

**SWATI MP-I 15.11.2025**

**PM-BIRSA MUNDA**

Prime Minister Narendra Modi and Home Minister Amit Shah paid tributes to iconic tribal freedom fighter Bhagwan Birsa Munda on his 150th birth anniversary today. In a social media post, Mr. Modi said that on this sacred occasion of Janjatiya Gaurav Divas, the entire nation reverently remembers the unparalleled contribution of Birsa Munda in protecting the pride of the motherland. He added that Birsa Munda's struggle and sacrifice against the injustices of foreign rule will continue to inspire every

generation.

Home Minister Amit Shah described Birsa Munda as a symbol of tribal identity, Indian pride, and a great freedom fighter. He said that Dharti Aaba, on one hand, inspired the tribal community to protect their culture and rights, while on the other, united them against the British regime and encouraged them to lead the Ulgulan Movement. The Home Minister added that Birsa Munda's life remains an inexhaustible source of inspiration for every patriot.

**<><><>PALLAVI/0817 HRS**

**SHUKLA MP-I 15.11.2025**

**DAY PM-JHARKHAND**

President Droupadi Murmu, **Vice President C P Radhakrishnan**, Prime Minister Narendra Modi, and Home Minister Amit Shah extended greetings to people of Jharkhand on the state's foundation day today.

In a social media post, President Murmu said that the talented and hardworking people of the land of Bhagwan Birsa Munda have enhanced the pride of the state and the entire country. She added that this state, rich in natural resources, has continued to make significant contributions to the nation's development. The President said that the rich folk arts of the tribal communities here enjoy prestige both in India and abroad, and the brave warriors of this land have set unparalleled examples of service to Mother India.

**The Vice President said that enriched by the contributions of its diligent people, Jharkhand is playing an invaluable role in the nation's development. He added that this land of Bhagwan Birsa Munda, imbued with valor, self-respect, and a rich tribal culture, is renowned for its glorious history.**

**The Prime Minister said,** the land of Bhagwan Birsa Munda, enriched with tribal culture, has a history filled with tales of courage, struggle, and self-respect. He wished for the continued progress and prosperity of the state and all its people.

Home Minister Shah in his message said that Jharkhand has played a leading role in every endeavor, from the freedom movement to fostering national pride. He described Jharkhand as the sacred land of natural resources and tribal heritage.

**<><><>PALLAVI/DRISHTI/1118 HRS**

**SHUKLA DP-I 15.11.2025**

**VAISHNAW-BIRSA MUNDA**

Union Information and Broadcasting Minister Ashwini Vaishnaw paid floral tributes to Bhagwan Birsa Munda on the occasion of his 150th birth anniversary today. In a social media post, Mr Vaishnaw extended his congratulations to all the countrymen on the Janjatiya Gaurav Diwas.

**<><>DRISHTI/1106 HRS**

---

**SWATI MP-I 15.11.2025**

**DIVYA KALA MELA**

Union Social Justice and Empowerment Ministry is organizing Divya Kala Mela from today at Lucknow University in Uttar Pradesh. Minister of State for Social Justice and Empowerment Banwari Lal Verma will formally inaugurate the fair tomorrow which will continue till 23rd of this month. Around 100 Divyang artisans, artists and entrepreneurs from around 18 States and Union Territories will exhibit their products and skills at this Mela. It will offer a range of products from different regions of India including Jammu and Kashmir along with the North-Eastern states. Products such as handicrafts, handloom items, embroidery work, packaged food, and more all supporting Vocal for local will be available under one roof.

The nine-day mela will remain open for public from 11 am to 9 pm.

In a statement, the Ministry highlighted that the event aims to showcase the products and artistic skills of Divyang entrepreneurs and artisans from across the country. Divyang artisans from 24 states participated in these 26 Melas held in the past three years have collectively earned business worth over 21 crore rupees.

**<><>ARZOO/0808 HRS**

**SWATI MP-I 15.11.2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast cold wave conditions at isolated places over Chhattisgarh, Madhya Pradesh, East Rajasthan, Jharkhand and Uttar Pradesh till tomorrow. The weather agency has also forecast thunderstorms accompanied with lightning over Tamil Nadu, Puducherry, Karaikal, Kerala, Mahe, Coastal Andhra Pradesh, Yanam,

Rayalaseema and Andaman and Nicobar Islands for the next two days.

Meanwhile, the air quality in Delhi-NCR continues to be in the very poor category, with an Air Quality Index (AQI) of 386 recorded at 7 AM today. According to the Central Pollution Control Board, most areas of the city crossed an AQI of 400. The AQI levels were recorded in Bawana at 437, Anand Vihar at 419, ITO area at 416, Punjabi Bagh at 401 and Pataparganj at 396.

In view of the poor air quality, the Commission for Air Quality Management has imposed Stage III of the Graded Response Action Plan in the national capital and adjoining areas.

<><><>**PALLAVI/0717 HRS**